REGD. No. H 18

విడిప్రతి 0-25 పై.

28-7-67 శుక్రవారం

# జమీన్‌రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడు

సంపుటి 39 ★ సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి ★ సంచిక 30

Calgas
For Calculated Economy
and
Save of Precious Time.
Now
Ready Stock
of all stoves.

రెడ్డి అండ్ రెడ్డి
ట్రంకురోడ్డు - నెల్లూరు
ఫోన్: 666

నెల్లూరు విలాస్ మహల్‌లో
28-7-67 తేది
శుక్రవారం నుండి
ది గ్రేట్ రేస్
కలర్ - పానావిజన్
గొప్ప హాస్యరసపూరితమైన చిత్రం

# హైదరాబాదు రాజీచర్చలు ఏమైనవి?

## ముఖ్యమంత్రి ఆదేశమే రాజీఅయితే కుదిరినట్లే-

## విప్లవవర్గంవారి వైఖరిచూస్తే సందిగ్ధస్థితే!

### సంజీవరెడ్డి, చంద్రశేఖరరెడ్డిగారలు ఉభయవర్గాల ప్రతినిధులుగా-

### చెంచురామానాయుడు నాయకుడుగా,

### విభేదాల పరిష్కారానికి అంగీకారం



సన్నిహితం చేసుకోకూడదు? - ఈ ధర్మ సందేహాన్ని త్రోసివేయలేము.



ఈ వార్తలకు వారు గట్టైన ధృవీకరణ లభించలేదు. —కొరవ 7 వ పేజీలో



విన్నదానినిబట్టి, తెలియవచ్చినదానినిబట్టి, అర్థంచేసుకున్నదానినిబట్టి — జిల్లా రాజకీయాలకు సంబంధించి, 20 తేది ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డిగారి సన్నిధానంలో జరిగిన రాజీ చర్చల పర్యవసానం— ముఖ్యమంత్రిగారి అభిమతము, ఆదేశములే రాజీఅయితే కుదిరినట్లే; పరస్పర అవగాహన, సహృదయత, చిత్తశుద్ధి వుభయవర్గాలమధ్య సామరస్యం పొసగినదనుటకు సూచన అయితే రాజీ జరిగినట్లు భావించలేము.

విప్లవవర్గంవారు రాజీకి కొన్ని ప్రతిపాదనలుచేశారు; వాటికి ఎదటివర్గంవారు తమ సమ్మతిని తెల్పలేదు. ముఖ్యమంత్రిగారు మీ వుభయులూ ఐక్యంగా మెలగండి అని తీర్పుయిచ్చారు. ఏ విషయమొచ్చినా చంద్రశేఖరరెడ్డి — సంజీవరెడ్డిగారలు మాట్లాడుకొని పరిష్కరించుకోవాలె; ఇరువురూ ఏకాభిప్రాయానికి రాలేకపోతే నాయుడుగారి నిర్ణయానికి బద్ధులుకావాలె; అదీకాకుంటే నేనున్నాను— అనికూడా అన్నారట శ్రీ బ్రహ్మానందరెడ్డి. ఆ ఆదేశాన్ని సలహాను శిరసావహించినట్లు కుయ్‌కయ్ మనకుండా అందరూ వచ్చేశారు. ఇదీ స్థూలంగా ఆనాడు జరిగిన విషయం.

ఇంకొకమార్గంనుండి తెలిసేదేమిటంటే —బ్రహ్మానందరెడ్డిగారు శ్రీ పి. సి. సుబ్బారెడ్డిగారిని చూడటకుపోయినప్పుడు, జిల్లాలోని తన అనుయాయులపట్ల సహృదయంతో వుండవలసిందిగా ముఖ్యమంత్రిని కోరారని; జిల్లాలోని సహకార సంస్థల విషయంలోకూడా సహాయపడవలసిందిగా కూడా కోరారని; అనారోగ్యంగావున్న పి. సి. అభీష్ట పర్యవసానంగానే ముఖ్యమంత్రి ఈ ఐక్యతాకృషికి గడంగారని అంటున్నారు. ముఖ్యమంత్రి వనువునే సహకారమంత్రి శ్రీ విజయభాస్కరరెడ్డిగారు పి. సి. ని కలసుకోవడం జరిగిందనికూడా ఈ వర్గాల భోగట్టా. కాని

ఆ తర్వాత ఇరువర్గాలవారి అభిప్రాయాలు, ధోరణిచూస్తే వీరిలో ఏమాత్రం మార్పువచ్చినట్లు కనబడదు. 20 తేది జరిగిందని చెప్పబడే రాజీప్రభావం కించిత్‌కూడా వీరిలో ద్యోతకంకాదు. ఇది జరిగేదా పట్టేదా అనే నిస్పృహాభిప్రాయం విప్లవ వర్గీయల్లో గోచరిస్తుంది.

అసలు ఈ రాజీఆలోచన, ప్రతిపాదన యెవరిది, ఎవరినుండివచ్చింది అనేఅంశం ఒకటుంది. శ్రీ ఆనం సంజీవరెడ్డిగారు ఈ సూచన ముఖ్యమంత్రిగారినుండే వచ్చినట్లు, దానికి తాను సుముఖతను వెల్లడించినట్లు కొందరితో వెలిబుచ్చినట్లు తెలుస్తున్నది దీనిని కాదనుటకు ఆధారాలేమీ లేవు. ఎన్నికలనంతరం బ్రహ్మానందరెడ్డిగారిలో కాంగ్రెస్‌వాదులమధ్య సమైక్యతను పెంపొందించి, రాష్ట్రంలో సంస్థను పటిష్ఠం చేయాలనేఅభిలాష గాఢంగావున్నట్లు, ఒక్క నెల్లూరుజిల్లావిషయంలోనేగాకుండా, అన్నిజిల్లాలకు సంబంధించి వారు ఇలాంటి సామరస్య కృషికే పుద్యుక్తులైవున్నారని అంటున్నారు. ముఖ్యమంత్రిలో అలాంటి అనక్తివుండడం సహజం. ఒక్కోరాష్ట్రంలో కాంగ్రెస్‌పార్టీనాయకునిమీద జరుగుతున్న తిరుగుబాటు, కాంగ్రెస్ మంత్రివర్గాలకు పడుతున్నగతి చూచినప్పుడు, తనరాష్ట్రంలో అలాంటి పరిణామాలు సంభవిల్లగూడదనే అభిలాష వారిలో వుండికరుతుంది. పీపిల్సు డెమొక్రటిక్‌ఫ్రంట్ సభ్యులకు అకస్మాత్తుగా కాంగ్రెస్‌లో ప్రవేశమివ్వడంలోనే ముఖ్యమంత్రిగారి ఈ ఆదుర్దా కొంతవరకు వ్యక్తమవుతుంది. కాని, కాంగ్రెస్ సమైక్యతపట్ల అంత మక్కువగల ముఖ్యమంత్రి, సయోధ్యయుంకు మంత్రివర్గంలో యెందుకు స్థానమివ్వకూడదు? వారిని యెందుకు

1969 మెట్రిక్ పరీక్షలకు
ఉచిత తర్ఫీదు
(బాలికలకు మాత్రమే)
భోజన వసతులు వుచితము.
వయస్సు 18-25 సంవత్సరముల లోపు 8th స్టాండర్డు ప్యాసయినట్లు సర్టిఫికేటు వుండవలెను. దరఖాస్తు ఫారములు తెల్లకాగితముపై ఆగష్టు 5 తేది లోగా ఈ క్రింది అడ్రసుకు పంపవలయును.
సెక్రెటరి,
సాంఘిక సేవాసమాజము,
అన్నారెడ్డిపాళెం పోస్టు,
(వయా) బుచ్చిరెడ్డిపాళెం,
నెల్లూరుజిల్లా.

రైతులకు
మంచి అవకాశము
★★★★★★
మావద్ద మైసూరు ఫర్టిలైజరు కంపెనివారి "లోటస్‌బ్రాండు"
అమోనియం ఫాస్ఫేట్, సూపర్ ఫాస్ఫేట్ మున్నగు
అన్ని రకముల ఎరువులు కలవు.
శ్రీ రామకృష్ణ ఫర్టిలైజర్ కంపెనీ,
(జిల్లాపరిషత్ ఆఫీసునకు ఎదురుగా)
292, ఆచారివీధి - నెల్లూరు.
టెలిఫోన్ : 206.

